నోటిఫికేషన్.సంఖ్య. క్రె/57/2022.

రాజస్వ మండలాధికారి గారి కార్యాలయం
ఆదిలాబాద్.19.12.2022.

# ప్రకటన

విషయము:- పౌర సరఫరాలు – ఆదిలాబాద్ జిల్లా - ఆదిలాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని చౌకధరల దుకాణం డీలర్ల ఖాళీల భర్తీకి సంబంధించిన ప్రకటన జారీ చేయుట –గురించి.

సందర్భం:- 1. జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.20, కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ ( సి.ఎస్.1-సిసిఎస్) డిపార్టుమెంటు తేది: 06.09.2018.

2.కలెక్టర్(పౌర సరఫరాలు),ఆదిలాబాద్ లేఖ సం.నం. DCSO/CS1/101/0004/202, తేది:07.06.2022.

2. DCSO, Adilabad గారి లేఖ సం. నం. DCSO/CS1/101/0004/202 తేది:06.12.2022.

*****

పై సందర్భము ను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని క్రింది మండలాల్లోని గ్రామాలలో గల చౌకధరల దుకాణం డీలర్ల ఖాళీలను భర్తీ చేయుటకు గురించి ప్రకటన జారీ చేయనైనది. ఖాళీగా ఉన్న చౌకధరల దుకాణముల వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | మండలం పేరు | చౌకధరల దుకాణము ఖాళీలు | |
|---|---|---|---|
| | | చౌకధరల దుకాణం నెం/ గ్రామము | రిజర్వేషన్ |
| 1. | ఆదిలాబాద్(అర్బన్) | 1. చౌకధరల దుకాణం - శాంతినగర్ - 1981011 | OC(W) |
| 2 | | 2. చౌకధరల దుకాణం - శాంతినగర్ - 1981015 | SC(W) |
| 3 | ఆదిలాబాద్(రూరల్) | 1. చౌకధరల దుకాణం – అనుకుంట - 1988004 | OC |
| 4 | | 2. చౌకధరల దుకాణం - హత్తిగుట్ట 1988013 | ST (General) |
| 5 | | 3. చౌకధరల దుకాణం - అనోదబుర్కి 1988016 | ST (Women) |
| 6 | బజార్ హత్నూర్ | 1. చౌకధరల దుకాణం -దేహగమ్-1 1910005 | BC-A(W) |
| 7 | | 2. చౌకధరల దుకాణం - గోకొండ 1910019 | ST (General) |
| 8 | బేల | 1. చౌకధరల దుకాణం- ఆవాల్పూర్ - 1905005 | OC |
| 9 | | 2. చౌకధరల దుకాణం – మొహబత్ పూర్ 1905008 | OC(PH) |
| 10 | | 3. చౌకధరల దుకాణం – బేల-II 1905026 | SC |
| 11 | భీంపూర్ | 1. చౌకధరల దుకాణం- గుంజాల - 1989005 | ST(W) |

| | | | |
|---|---|---|---|
| 12 | బోథ్ | 1. చౌకధరల దుకాణం – నక్కల్వాడ 1911011 | EWS |
| 13 | | 2. చౌకధరల దుకాణం – కోట-కె 1911022 | BC-B(W) |
| 14 | ఇచ్చోడ | 1. చౌకధరల దుకాణం- ముక్ర-బి 1909007 | OC |
| 15 | | 2. చౌకధరల దుకాణం – నర్సాపూర్ 1909016 | ST(General) |
| 16 | జైనథ్ | 1. చౌకధరల దుకాణం – దీపాయిగూడ 1904005 | OC(W) |
| 17 | | 2.చౌకధరల దుకాణం- మాకోడ 1904008 | OC |
| 18 | | 3. చౌకధరల దుకాణం – లేకర్వాడ 1904018 | ST |
| 19 | | 4. చౌకధరల దుకాణం- పార్ది(బి) 1904034 | ST(Women) |
| 20 | మావల | 1. చౌకధరల దుకాణం – రాంనగర్ 1991002 | SC |
| 21 | | 2.చౌకధరల దుకాణం- కే ఆర్ కే కాలనీ 1991009 | EWS(W) |
| 22 | | 3. చౌకధరల దుకాణం - కే ఆర్ కే కాలనీ 1991010 | BC-D(W) |
| 23 | సిరికొండ | 1. చౌకధరల దుకాణం- రిమ్మ 1992002 | ST(Women) |
| 24 | | 2. చౌకధరల దుకాణం- కొండపూర్ 1992001 | ST(General) |
| 25 | తాంసి | 1. చౌకధరల దుకాణం- కప్పర్ల 1992002 | BC-A |
| 26 | గుడిహత్నూర్ | 2. చౌకధరల దుకాణం- సీతాగొంది 1992001 | ST(General) |
| 27 | | 2. చౌకధరల దుకాణం- గుడిహత్నూర్ 1992001 | ST(General) |

**1.విద్యార్హత:**

1. దరఖాస్తు దారులు కనీస విద్యార్హత పదవ తరగతి (యస్.యస్.సి) పాసై ఉండాలి.
2. ఒకవేళ పదవ తరగతి కంటే ఎక్కువ విద్యార్హత కలవారు వచ్చినప్పటికి వారిని కూడా చౌక ధరల దుకాణం డీలర్ గా నియమించుటకు పదవ తరగతి పాస్ అయిన వారితో సమానంగా చూడబడును.

**2. వయస్సు:**

దరఖాస్తు దారులు 18 సంవత్సరాల వయస్సు పై బడి 40 సంవత్సరాల లోపు ఉం వయస్సు కలిగి ఉండవలెను. దరఖాస్తు దారుల పై ఎలాంటి సివిల్/క్రిమినల్ కేసులు ఉండి ఉండరాదు. (ఎస్సి & ఎస్టి లకు వయోపరిమితి వర్తించును.)

**3. నివాసం/స్థానికత:**

దరఖాస్తు దారులు అతడు/ఆమె సంబందిత గ్రామ నివాసి అయి ఉండవలెను లేదా చౌకధరల దుకాణం ఏ గ్రామపంచాయతి పరిధిలో ఉన్నచొ. ఆ గ్రామ పంచాయతి గ్రామానికి సంబందించిన వారు అయి ఉండాలి.

స్థానికేతరులు దరఖాస్తు సమర్పించరాదు. **పుట్టిన తేది, విద్యార్హతలు, కులం, పూర్తి చిరునామా మరియు స్థానికతకి తగు ధ్రువ పత్రములను జతచేయవలెను.**

**4. ఇతరములు:**

1. రెవిన్యూ శాఖలో పని చేయు వారికీ దగ్గరి బందువు అయి ఉండరాదు.
2. పౌరసరఫర సంస్థలో పని చేయు వారి బంధువులకు మరియు పంచాయత్ కార్యదర్శులకు బందువులై ఉన్న వారిని చౌక ధరల దుకాణం డీలర్ గా నియమించబడరు.
3. గ్రామపంచాయత్ సర్పంచ్, మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్, సహకార సంఘ సభ్యులు, మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు చౌకధరల దుకాణం డీలర్ కి అనర్హులు.
4. చౌకధరల దుకాణం డీలర్ గా నియమించబడిన వ్యక్తి ఒకవేళ ఏదైనా ఒక గ్రామ పంచాయతీకి గాని మునిసిపాలిటికి కాని ఇతర ప్రజా సంబందమైన సంస్థలకు కాని ఎన్నిక అయినట్టు ఐతే వారిని డీలర్ గా తొలగించుటకు సమ్మతి పత్రం రాసి ఇయ్యవలెను.
5. డీలర్ గా నియమించిన వ్యక్తి తప్పకుండ 5 సంవత్సరములు పని చేయుటకు సిద్దం అయి ఉండవలెను. లేనిచో వారు కట్టిన దరావత్ జప్తు చేయబడును.
6. అభ్యర్థులు తగినంత ఆర్థిక స్తోమత కలిగి ఉండవలెను.
7. దరఖాస్తు దారులు వారు దాఖలు చేయు సమయంలో వారు ఏ చౌకధరల దుకాణమునకు దరఖాస్తు చేయుచున్నారో కచ్చితంగా రాయవలెను. మరియు రిజర్వేషన్ వారికీ కేటాయించిన దుకాణములకు అట్టి దరఖాస్తు ని చేయవలెను.

**5. వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నియామకం:**

| సంఖ్యా | పరీక్ష విదానం | మార్కులు |
|---|---|---|
| 1. | వ్రాత పరీక్ష | 80 |
| 2. | ఇంటర్వ్యూ | 20 |

వ్రాత పరీక్ష నందు నూరు(100) మార్కులకి కనీసం ముప్పై రెండు (32) మార్కులు సాదించిన వారిని ఇంటర్వ్యూకు ( మౌఖిక పరీక్ష ) 1:5 నిష్పత్తి ప్రకారం పిలువబడును. ఒకవేళ 5 గురు అభ్యర్థులు కంటే తక్కువ సంఖ్యా లో కనీస అర్హత సాదించిన అభ్యర్థులు ఉన్నచో వారందరు మౌఖిక పరీక్షకు అర్హులు. తదుపరి 5 అభ్యర్థుల కంటే ఎక్కువ ఉన్నచో అభ్యర్థులు కనీస అర్హత సాదించినచొ వారి వ్రాత పరీక్ష ఆదారంగా అవరోహణ క్రమములో మౌఖిక పరీక్ష నిర్వహించబడును.

**6.సిలబస్:**

ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణి వ్యవస్థ మరియు చౌక ధరల దుకాణాల డీలర్ నిర్వహించాల్సిన రికార్డులపై మరియు రాష్ట్రములో ప్రజా పంపిణి వ్యవస్థ యొక్క పనితీరు గురించి మరియు ప్రజా పంపిణి వ్యవస్థ అమలు మరియు ఇతర సాదారణ సమస్యలు/ విషయాలు.

**7. దరఖాస్తు విదానం:**

పైన పేర్కొన్న ఖాళీలు పూరించుటకు దరఖాస్తులు తేది.**21.12.2022 నుండి 06.01.2023** వరకు రాజస్యమండాలదికారి గారి కార్యాలయము, ఆదిలాబాద్ నందు దాఖలు చేసుకోనవలెను (సెలవు రోజులలో దరఖాస్తులు స్వీకరించబడవు). దరఖాస్తు చేసుకొనిన అభ్యర్దులు తేది.**22.01.2023(ఆధివారం)** తేదిన వ్రాత పరీక్షకు ఉదయం సమయం.**11.00 AM** గం,, ల నుండి మధ్యాహ్నం **1.00 PM** నిమిషాల వరకు **ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు),ఆదిలాబాద్** నందు నిర్వహించబడును. మరియు **27.01.2023(శుక్రవారం)** తేది ఉదయం **11.00 AM** గం లకు **రాజస్యమండాలదికారి గారి కార్యాలయము ఆదిలాబాద్** నందు తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలతో ఇంటర్వ్యూ కి హాజరు కావలెను.

దరఖాస్తు దారులు రూపాయలు 1000/-(రూ.వేయి).చెల్లించి దరఖాస్తు పత్రములను **రాజస్యమండాలదికారి** గారి కార్యాలయము **ఆదిలాబాద్** నందు పొందగలరు.

సంబందిత తహసిల్దార్లు ఖాళీలు గల చౌకధరల దుకాణము యొక్క గ్రామ పంచాయతి/మున్సిపాలిటి కార్యాలయము నోటీసు బోర్డు పై ప్రకటనను విధిగా అతికింపచేసి సంబందిత వ్యక్తిచే ధ్రువికరణను రాజస్వ మండలాధికారి గారి కార్యాలయమునకు పంపవలెను.

Sd/-Rathod Ramesh

రాజస్వ మండలాధికారి గారి

ఆదిలాబాద్

**//Attested//**

**Divisional Administrative Officer**